News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :314 | ఖమ్మం | శనివారం, డిసెంబర్ 28, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# మౌన మునికి మహో నివాళి

పార్థివ దేహాన్ని దర్శించుకున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ, సోనియా, ఖర్గే, రాహుల్, ప్రియాంక

సభ్యతకు నిలువెత్తు నిదర్శనం: రాంనాథ్ కోవింద్

ఏఐసీసీ కార్యాలయానికి పార్థివదేహం

రాజ్ ఘాట్ వద్ద అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

వివరాలు 2లో..



## మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



- నిన్న ఢిల్లీకి చేరుకొని నేరుగా మన్మోహన్ సింగ్ నివాసానికి సీఎం
- మన్మోహన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలంగాణ సీఎం
- మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించిన ఢిల్లీ సీఎం అతిశీ, కేజ్రీవాల్

వివరాలు 2లో..

తెలంగాణ ఉద్యమం సమయంలో

## మన్మోహన్ సింగ్ అందించిన సహకారం మరువలేనిది



- తెలంగాణ ఏర్పాటు వరకు మన్మోహన్ విశేష సహకారం అందించారన్న కేసీఆర్
- తెలంగాణ సమాజానికి ఆయన అత్యంత ఆప్తుడు అన్న కేసీఆర్
- ఆర్థిక సంస్కరణల రూపకర్తగా అద్భుతమైన సేవలు అందించారని కితాబు

వివరాలు 2లో..




# వాయిదా

ఫార్ములా –ఈ కేసులో ఏసీబీ కౌంటర్

కేటీఆర్ క్వాష్ పిటిషన్ విచారణ 31కి వాయిదా వేసిన హైకోర్టు

పుష్ప బెయిల్ పిటిషన్ పై కౌంటర్ వేసేందుకు టైం అడిగిన పోలీసులు

విచారణ ఈ నెల 30కి పోస్ట్ పోన్ చేసిన నాంపల్లి కోర్టు

వివరాలు 2లో..

## విచారణకు 2 కీలక కేసులు

రెండు కీలక కేసుల విచారణ వాయిదా పడింది. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ను ఏ1గా, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను ఏ2గా, ఇంజినీర్ బీఎల్ ఎన్ రెడ్డిని ఏ3గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిన్న హెచ్ఎండీఏ కమిషనర్ దానకిషోర్ స్టేట్మెంట్ సైతం ఏసీబీ రికార్డు చేసింది. అయితే ఈ కేసులో తనను రాజకీయ కక్షతో ఇరికించారని పేర్కొంటూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కేసు విచారణకు రాగా ఏసీబీ అధికారులు పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేశారు. పరిశీలించిన

## విద్యుత్ ఛార్జీల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ధర్నాలు..

- రూ. 15,485 కోట్ల భారం మోపారంటూ వైసీపీ మండిపాటు
- విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చంద్రబాబు హామీ ఇచ్చారన్న పెద్దిరెడ్డి
- ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ కు కూడా మంగళం పలుకుతున్నారని ఆగ్రహం

వివరాలు 2లో..




న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తో భారీ సైబర్ దోపిడీకి ప్లాన్..

## క్లిక్ చేస్తే పైసలు మాయం




- ఏపీకే ఫైల్స్ పట్ల అలెర్ట్ గా ఉండాలి
- టీజీఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కీలక సూచనలు

న్యూ ఇయర్ గ్రీటిం గ్స్ పేరుతో ఉన్నదంతా దోచుకు నేందుకు సైబర్ నేరగాళ్లు ప్లాన్ వేశారని టీజీఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. ‘ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నావారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమేకాదు. ఫోన్లలో ఉన్న వ్యక్తిగత సమాచా రం అంతా పోగొట్టుకోవా ల్సి వస్తుంది. న్యూ ఇయర్ విషెస్ ఫొటోలు, మెసేజ్ లను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు

వివరాలు 2లో..

పార్టీ శ్రేణులు కనబరుస్తున్న అంకితభావానికి,

## చిత్తశుద్ధికి హ్యాట్సాఫ్

- కూటమి సర్కారు విద్యుత్ చార్జీలు పెంచిందంటూ వైసీపీ ఫైర్
- రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు
- ధర్నా కార్యక్రమాలు విజయవంతం అయ్యాయన్న జగన్
- పార్టీ శ్రేణులను అభినందిస్తూ ట్వీట్

కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రజల నడ్డి విరగ్గొడుతోందని, ఛార్జీలు తగ్గించాల్సిందేనంటూ వైసీపీ నేతలు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు చేపట్టడం తెలిసిందే. దీనిపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు.రాష్ట్రంలో కరెంటు చార్జీల పెంపును

వివరాలు 2లో..



తెలంగాణ నేతల లేఖలకు

## టీటీడీ అనుమతి

వారానికి 2 రోజులు సిఫార్సు లేఖలకు ఛాన్స్

కీలక నిర్ణయం తీసుకున్న దేవస్థాన బోర్డు



తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు శుభవార్త చెప్పింది. వారానికి రెండు రోజుల పాటు తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రుల లేఖలను అనుమతించనున్నట్టు పేర్కొంది.

వివరాలు 2లో..

బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు

## నిర్వహించాలి

- బీసీ రిజర్వేషన్లపై గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని డిమాండ్
- బీసీ రిజర్వేషన్ల పెంపుపై స్పష్టత లేకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఎలా? అని ప్రశ్న
- బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని మాట తప్పారని విమర్శ



బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలుపై గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాల న్నారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల కు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయన్నారు.

వివరాలు 2లో..

## ఏపీలో కొత్త ఏడాది జోష్.. ఈ బ్రాండ్లను ఎగబడి కొంటున్న మద్యం ప్రియులు

ఏపీలో కొత్త ఏడాది జోష్ కనిపిస్తోంది. న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్ హడావుడితో పాటు వైన్ షాప్స్ దగ్గర మద్యం ప్రియుల సందడి కూడా మొదలైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త బ్రాండ్లను అందుబాటులోకి తేవటమే కాకుండా రూ. 99కే నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తేవడంతో మద్యం ప్రియులు రెట్టించిన ఉత్సాహంతో మద్యం

వివరాలు 2లో..



## ఏపీలో రద్దీగా మారిన రిజిస్ట్రేషన్ కార్యాలయాలు

- ఏపీలో పెరగనున్న రిజిస్ట్రేషన్ చార్జీలు
- తొలుత జనవరి 1 నుంచి ధరలు పెంచాలనుకున్న కూటమి సర్కారు
- ఇంకా కసరత్తులు కొనసాగుతుండడంతో ఆ నిర్ణయం వాయిదా
- ఈ నేపథ్యంలో, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు భారీగా వస్తున్న ప్రజలు

వివరాలు 2లో..



# సన్నాలే కావాలంటే సాగు తీరు మారాలి

**ప్రస్తుతం 36% విస్తీర్ణంలోనే సన్నరకం**
**62% దొడ్డు రకాలే.. అవే పేదలకిచ్చే బియ్యం**
**అయినా క్షేత్రస్థాయిలో అనేక ప్రతిబంధకాలు**



పేదలకిచ్చేది దొడ్డు రకాల బియ్యం.. వండితే ముద్దగా తయారవుతుంది. అందుకే అధిక శాతం కార్డుదారులు అమ్ముకుంటున్నారు. సన్నబియ్యం పంపిణీ చేస్తే వాటినే తింటారు. రైతుల్లో అవగాహన కల్పించి సన్న రకాల వరినే సాగు చేయించండి

### ప్రజాప్రతినిధుల సూచన
సన్నబియ్యం రకాల వరికి కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కంటే అధిక రేటు లభిస్తుంది. అధిక దిగుబడి, గిట్టుబాటు ధర లభిస్తే.. వాటిని కాదని దొడ్డు రకాలను ఎందుకు సాగు చేస్తాం? లాభాలొస్తాయంటే కాలదన్నుకుంటామా?

### రైతుల ప్రశ్న
ఆయా ప్రాంతాలు, వాతావరణ పరిస్థితులకు అనువైన వంగడాలు ఎంపిక చేసుకుని సాగు చేస్తే దిగుబడులొస్తాయి. ధర కోసం అనువుగాని రకాలు సాగు చేస్తే నష్టాలే.

### శాస్త్రవేత్తల అభిప్రాయం
రాష్ట్రంలోని మొత్తం వరి సాగు విస్తీర్ణంలో సన్న రకాలు 36% మాత్రమే. ఇవే ఫైన్, సూపర్ ఫైన్ రకాల బియ్యం. మిగిలిన 62 శాతానికి పైగా విస్తీర్ణంలో సాగయ్యేది దొడ్డు రకాలే. వీటినే ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ఇస్తున్నారు. సాధారణంగా సన్న బియ్యం రకాలకు మద్దతు ధర కంటే ఎక్కువ రేటు లభిస్తుంది. దొడ్డు రకాలైతే.. రైతు పండించే ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరపై సేకరించాలి. ఆహార భద్రతలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ధాన్యాన్ని కొని, బియ్యం ఆడించి రేషను కార్డుదారులకు ఇచ్చేందుకు కిలోకు (ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లింగ్, గోదాములకు చేర్చడం, అక్కడ నుంచి రేషన్ దుకాణాల ద్వారా సరఫరా, డీలర్ల కమిషన్ మొత్తం కలిసి) రూ.43.50 ఖర్చవుతోంది. వాటిని ఉచితంగా పేదలకు అందిస్తున్నాయి. అయితే పేద కుటుంబాలవారు అధిక శాతం మంది నాణ్యత సరిగా లేదంటూ దళారులకు కిలో రూ.10 నుంచి రూ.11 చొప్పున అమ్మేస్తున్నారు. ఇందులో కొంత మళ్లీ రీసైక్లింగ్ ద్వారా పౌరసరఫరాలశాఖకు వస్తుంటే మరికొంత విదేశాలకు ఎగుమతి అవుతోంది. అలాంటప్పుడు అందరూ తినగలిగే సన్నబియ్యం రకాలనే రైతులు సాగు చేయొచ్చుగా అనేది అందరి ప్రశ్న. దీనికి క్షేత్రస్థాయిలో ఎన్నో ప్రతిబంధకాలున్నాయి.

### సన్నబియ్యమంటే ఎందుకంత ఇష్టం?
దిగుబడి, పోషకాలు, ఇతరత్రా అంశాల కంటే.. బియ్యం సన్నగా ఉన్నాయా? వంట బాగుంటుందా? అనే వినియోగదారులు ఆలోచిస్తున్నారు.
సన్న రకాల బియ్యంతో వండే అన్నం పొడిపొడిగా ఉంటుంది. చిన్నచిన్న మెతుకులతో తినడానికి అనువుగా ఉంటుంది. అందుకే ఈ రకం బియ్యం అంటే అందరికీ ఇష్టం.

దొడ్డు రకాలైతే ముద్దగా తయారవుతున్నాయి. మెతుకులు లావుగా ఉంటాయి. ఏ సీజన్‌లో పండించిన పంటను అదే సీజన్‌లో మిల్లింగ్ చేసి.. ఆ వెంటనే పంపిణీ చేయడమూ ముద్దగా తయారవడానికి ఒక ప్రధాన కారణం.
రాష్ట్రంలో సాగయ్యే 12.40 లక్షల ఎకరాల సన్న రకాల వరిలో బీపీటీ-5204 (సాంబ మసూరి) రకమే 52% ఉండటం గమనార్హం. ఏపీలోనే కాదు, తెలంగాణ, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లోనూ ఈ రకానికి అధిక డిమాండు ఉంది. దీని తర్వాత నంద్యాల సన్నాలకు డిమాండు ఎక్కువ. ఆర్‌జీఎల్-2537 (ఉత్తరాంధ్రలో అధికం), ఎన్‌డీఎల్‌ఆర్-7, జేజీఎల్-384, కేఎన్‌ఎం-1638, ఆర్‌ఎన్‌ఆర్-15048, ఎన్‌పీ-9558 తదితర రకాలు ఉన్నాయి. సన్న రకాల వరి సాగులో నంద్యాల, గుంటూరు, కృష్ణా, అనకాపల్లి జిల్లాలు అగ్రస్థానంలో ఉన్నాయి.

### ఇక్కడే అధికం
రాష్ట్రంలో 15 జిల్లాల్లో 21.65 లక్షల ఎకరాల్లో దొడ్డు రకాల వరిని రైతులు సాగు చేస్తున్నారు. ఇందులో 9 జిల్లాల పరిధిలోనే 18.30 లక్షల ఎకరాలు సాగవుతోంది. గోదావరి, కృష్ణా డెల్టాలతోపాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఈ రకాల సాగు ఎక్కువగా ఉంది.
ఈ సాగులో శ్రీకాకుళం, కృష్ణా, విజయనగరం జిల్లాల వాటా 38.14% ఉండటం గమనార్హం.
దొడ్డు రకాల్లో స్వర్ణ ఎంటీయూ-7029 సాగు అధికం. సుమారు 5 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఎంటీయూ-1318, ఎంటీయూ-1121, ఎంటీయూ-1061, ఎస్.స్వర్ణ, ఎంటీయూ-1064, ఎంటీయూ-1262 తదితర రకాలున్నాయి.

### సన్నబియ్యమే పంపిణీ చేయాలంటే..
రాష్ట్రంలో రేషన్ కార్డుదారులతోపాటు వివిధ పథకాల (కార్డుదారులు, వసతిగృహాలు, మధ్యాహ్నభోజనం, జైళ్లకు.. ఇతరత్రా సరఫరా)

కింద పంపిణీకి ఏడాదికి 30 లక్షల టన్నులకు పైనే బియ్యం కావాలి. దీనికి ఖరీఫ్, రబీల్లో సగటున 50 లక్షల టన్నుల ధాన్యం సేకరిస్తున్నారు. ఇప్పుడు అందరికీ సన్నబియ్యమే ఇవ్వాలంటే మార్కెట్ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని సుమారు 40 లక్షల ఎకరాల్లో సన్నరకాల వరి వేయించాలి. అంటే ప్రస్తుతం సాగు చేస్తున్న 12.40 లక్షల ఎకరాలకు అదనంగా ఖరీఫ్, రబీలో మరో 28.60 లక్షల ఎకరాల్లో సాగు చేయిస్తేనే సన్న బియ్యం పంపిణీ సాధ్యమవుతుంది.
సేకరణ వ్యయం కూడా భారీగా పెరుగుతుంది. ప్రస్తుతం కిలో రేషన్ బియ్యానికి ప్రభుత్వం రూ.43.50 వరకు ఖర్చు పెడుతోంది. సన్న రకాల బియ్యం ఇవ్వాలంటే ఇది రూ.50కి పైగా అయ్యే అవకాశం ఉంది.
సన్నరకాల ధాన్యానికి అధిక ధర లభిస్తే రైతులు మార్కెట్లోనే అమ్ముకునే వీలుంటుంది. అప్పుడు మద్దతు ధరకు అదనంగా బోనస్‌తోపాటు మరింత ధర చెల్లించాల్సి రావచ్చు.

### సన్న రకాల సాగుకు ఇబ్బందులేంటి?
డెల్టా ప్రాంతంలో రెండు పంటలకు ఎకరాకు 25 నుంచి 30 బస్తాల ధాన్యం కౌలుగా ఇవ్వాలి. దొడ్డు రకాలైతే అధిక దిగుబడి వస్తాయి. ఖరీఫ్‌లో కౌలుకు ఇచ్చినా.. రబీలో మిగులుతాయనే ఆశ ఉంటుంది. సన్న రకమైతే దిగుబడి సరిగా రాదు. సాగు గిట్టుబాటవదు.

డెల్టా ప్రాంతంలో నీటితడి రైతుల చేతుల్లో ఉండదు. నాట్లు వేసిన దగ్గర్నుంచి వరదలే. ఏటా మూడు, నాలుగుసార్లు మునకలేయాలి.
దొడ్డు రకాలైతే కొన్ని రకాల తెగుళ్ల తట్టుకోవడంతోపాటు.. స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుకూలం.

రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో పండించే సన్న రకాల వరితో పోలిస్తే.. గోదావరి డెల్టాలో వచ్చే బియ్యం నాణ్యత తక్కువే. దిగుబడి కూడా తగ్గుతుంది. అంటే ఇటు దిగుబడి, అటు ధర తక్కువే.

### సాగు చేయించి చూస్తే..
సన్న రకాల వరి సాగు చేయించాలనే ఆలోచన మంచిదే అయినా.. వాస్తవంలో అంత తేలిక కాదని అధికారులే పేర్కొంటున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో కొందరు ఔత్సాహిక రైతుల ద్వారా తాము సన్న రకాలను సాగు చేయించినప్పుడు ఈ విషయం వెల్లడైందని చెబుతున్నారు. అప్పట్లో వర్షాలు, వరదలతో సాధారణ దిగుబడి కంటే 10 బస్తాలు తగ్గింది. వచ్చిన పంట కూడా నాణ్యంగా లేదంటూ కొనేందుకు వ్యాపారులూ ముందుకు రాలేదు. వాటిని అమ్మడానికి వ్యవసాయశాఖ అధికారులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. చివరికి మద్దతు ధర కంటే తక్కువకే అమ్మారు. డెల్టా ప్రాంతంలో సన్న రకాలు సాగు చేసే రైతుల్లో అధిక శాతం మంది వాటిని ఇంట్లో తిండిగింజలుగా వాడుకుంటున్నారు.

### ప్రభుత్వం ఏం చేయాలి?
అనుకూల ప్రాంతాల్లోనే అధిక విస్తీర్ణంలో సన్న రకాల సాగు చేయించాలి.
నాణ్యమైన విత్తనాలు రాయితీపై అందించాలి.
అక్కడ సాగునీటికి లోటు లేకుండా ప్రణాళికలు అమలు చేయాలి.
అధిక విస్తీర్ణంలో సాగు చేయాలంటే.. ప్రోత్సాహకంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలి.

### దొడ్డు బియ్యం ఎగుమతి చేయొచ్చు
దొడ్డు రకాల వరి సాగు కూడా తగ్గించాల్సిన పనిలేదు. ఈ రకం బియ్యం విదేశాలకు అధికంగా ఎగుమతి అవుతున్నాయి. అక్కడ డిమాండూ ఉంది. అందుకే దొడ్డు రకాలను రైతుల నుంచి సేకరించి మిల్లింగ్ చేయించి, విదేశాలకు ఎగుమతి చేయొచ్చు. దీంతో మన రైతులకు మేలు కలుగుతుంది. విదేశాల్లో మన మార్కెట్‌ను కాపాడుకున్నట్లూ ఉంటుంది. అయితే అవినీతితో కుళ్లిపోయిన పౌరసరఫరాల విభాగం ద్వారా కాకుండా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తే మేలని రైతు సంఘాల నేతలు సూచిస్తున్నారు.

## రెండు కీలక కేసుల విచారణ వాయిదా..

- మొదటి పేజి తరువాయి
ఉన్నత న్యాయస్థానం విచారణను ఈ నెల 31కి వాయిదా వేసింది. ఈ నెల 30వ తేదీ వరకు కేటీఆర్ ను అరెస్టు చేయవద్దంటూ సూచించింది.

### వర్చువల్ గా హాజరైన పుష్ప
సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై విచారన ఈ నెల 30కి వాయిదా పడింది. ఇవాళ్టితో ఆయన 14 రోజుల రిమాండ్ గడువు ముగిసింది.దీంతో ఆయన వర్చువల్ గా( వీడియో కాన్ఫరెన్సు ద్వారా) విచారణకు హాజరయ్యారు. బెయిల్ పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని పోలీసులు కోరడంతో ఈ నెల 30వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు న్యాయమూర్తి ప్రకటించారు.

## తెలంగాణ నేతల లేఖలకు టీటీడీ అనుమతి

- మొదటి పేజి తరువాయి
. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేల లేఖలను పెద్దగా పట్టించుకోలేదు. దీంతో ఇక్కడి మంత్రులు, ఎమ్మెల్యేలు శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు లేఖలు అందించినా అవి బుట్టదాఖలయ్యేవి. తమ లేఖలను కూడా అనుమతించాలని ఇటీవలే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కోరారు.తెలంగాణలోని దేవాలయాలకు వస్తే తాము అక్కడి మంత్రులు, ఎమ్మెల్యేల లేఖలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అలాగే తిరుమలలోనూ వర్తింపజేయాలని కోరారు. హైదరాబాద్ లో ఆస్తులు ఉన్న ఏపీ మంత్రులు, నాయకులు ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందంటూ ఫైర్ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఏపీ సర్కారుకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తాజాగా టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. వారానికి రెండు రోజుల పాటు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలతో ప్రత్యేక దర్శనాలకు అనుమతించాలని నిర్ణయించింది.

## ఏపీలో రద్దీగా మారిన రిజిస్ట్రేషన్ కార్యాలయాలు

ఏపీలో రిజిస్ట్రేషన్ చా ర్జీలు పెరగనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే చార్జీల పెంపుదలపై ప్రతిపాదనలను అధి కారులు ప్రభుత్వం ముందుంచారు. జనవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలను అమలు చేయాలని భావించి నప్పటికీ, విధివిధానాలపై కసర త్తులకు మరికొంత సమయం పట్టేట్టు ఉండడంతో ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది. ఇక, కొత్త చార్జీల అమలు ఎప్పటి నుంచి అనేది కచ్చితంగా తెలియకపోయినప్పటికీ... రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు ఖాయమైన నేపథ్యంలో, ఇవాళ రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు రద్దీతో కిటకిటలాడాయి. చార్జీలు పెంచేంత వరకు ఆగకుండా... ఆస్తుల రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్ల కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుండడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద కోలాహలం నెలకొంది. సాధారణ దినాలతో పోల్చితే రెట్టింపు సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. కాగా, కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలపై సోమవారం నాడు స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

## పార్టీ శ్రేణులు కనబరుస్తున్న అంకితభావానికి, చిత్తశుద్ధికి హ్యాట్సాఫ్

- మొదటి పేజి తరువాయి
వ్యతిరేకిస్తూ గళం విప్పిన ప్రజలకు తోడుగా, ప్రజల పక్షాన వైసీపీ చేపట్టిన నిరసనలను విజయవంతం చేసిన వైసీపీ నేతలకు, కార్యకర్తలకు అభినందనలు అంటూ జగన్ ట్వీట్ చేశారు.
"పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలకు బాసటగా నిలుస్తూ, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహించారు. ప్రజల తరఫున, ప్రజా సమస్యల పట్ల పార్టీ శ్రేణులు కనబరుస్తున్న అంకితభావానికి, చిత్తశుద్ధికి హ్యాట్సాఫ్" అంటూ పార్టీ క్యాడర్ ను ఉత్తేజపరిచేలా జగన్ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమం సమయంలో మన్మోహన్ సింగ్ అందించిన సహకారం మరువలేనిది

తెలంగాణ ఉద్యమం సమయం నుంచి రాష్ట్రం ఏర్పాటు వరకు మన్మోహన్ సింగ్ అందించిన సహకారాన్ని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరిచిపోదని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. భారత్‌లో ఆర్థిక సంస్కరణల రూపకర్తగా మన్మోహన్ సింగ్ దేశానికి అద్భుతమైన సేవలు అందించారని ప్రశంసించారు. మన్మోహన్ సింగ్‌తో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. తెలంగాణ కోసం తాము ఉద్యమించిన సమయంలో ప్రతి సందర్భంలోనూ ఆయన మనోధైర్యాన్ని నింపారని గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ఏర్పాటయిందన్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనిదన్నారు. తెలంగాణ సమాజానికి ఆయన అత్యంత ఆప్తుడు అన్నారు. ఆయనకు బీఆర్ఎస్ తరఫున ఘననివాళి అర్పిస్తున్నామన్నారు. మన్మోహన్ అంత్యక్రియలకు హాజరుకావాలంటూ కేటీఆర్ ను, ఎంపీలను కేసీఆర్ ఆదేశించారు.

## న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తో భారీ సైబర్ దోపిడీకి ప్లాన్.. క్లిక్ చేస్తే పైసలు మాయం

- మొదటి పేజి తరువాయి
చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్ (ఏపీకే) ఫైల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లిపోతుంది. బ్యాంకు అకౌంటివివరాలు, ఫొటోలు, వీడి యోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ఫైల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సం వత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది. అంతా జాగ్రత్తగా ఉండాలి' అని సూచించారు.

## బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- మొదటి పేజి తరువాయి
కానీ బీసీ రిజర్వేషన్ల పెంపుపై స్పష్టత లేకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఎలా? అని ప్రశ్నించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు. బీసీల జనాభా ఎంతో తెలియకుండానే హామీ ఎలా ఇచ్చారని నిలదీశారు. జనాభాలో సగానికి పైగా బీసీలు ఉన్నారని, మరి 42 శాతం రిజర్వేషన్ ఇస్తే ఎలా? అన్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచకుంటే ఎన్నికలు జరగనివ్వబోమని హెచ్చరించారు. మండల కేంద్రాలు, జిల్లాల్లో బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతామన్నారు.కనీసం ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు అయినా ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఊరుకునేది లేదన్నారు. లేదంటే బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చే వరకు ఆగాలన్నారు. బీసీ జనాభా ఎంతో వెల్లడించాకే ఎన్నికలపై ఆలోచన చేయాలని సూచించారు. బీసీలకు బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి మాట తప్పిందని విమర్శించారు.

## మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించారు. ఢిల్లీకి చేరుకున్న ఆయన నేరుగా మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. మన్మోహన్ పార్థివదేహం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రేవంత్ రెడ్డి ఈరోజే హైదరాబాద్ తిరుగు ప్రయాణం కానున్నారు.మన్మోహన్ సింగ్ నిన్న రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివ దేహానికి రాష్ట్రపతి, ప్రధాని, కేంద్రమంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు నివాళులర్పిస్తున్నారు. ఢిల్లీ సీఎం అతిశీ, మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నివాళు లు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## విద్యుత్ ఛార్జీల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ధర్నాలు..

విద్యుత్ ఛార్జీల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు, కార్యకర్తలు ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రజలపై రూ. 15,485 కోట్ల భారం మోపారని వైసీపీ నేతలు మండిపడుతున్నారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోని విద్యుత్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపట్టారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరులో మాట్లాడుతూ... విద్యుత్ బిల్లుల బాదుడుతో ప్రజలను ప్రభుత్వం దోచుకుంటోందని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలను పెంచబోమని, వీలైతే తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని... ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని అన్నారు. విద్యుత్ ఛార్జీలను తగ్గించకపోగా... రూ. 15,485 కోట్ల బాదుడుకి చంద్రబాబు శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కు కూడా మంగళం పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి ఉచిత విద్యుత్ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## ఏపీలో కొత్త ఏడాది జోష్.. ఈ బ్రాండ్లను ఎగబడి కొంటున్న మద్యం ప్రియులు

- మొదటి పేజి తరువాయి
కొంటున్నారు. రికార్డు స్థాయిలో అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఎన్నికల్లో చెప్పినట్టుగానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ 99 కే మద్యం అందుబాటులోకి తేవడంతో ఇప్పుడు ఈ బ్రాండ్ల హవా కొనసాగుతోంది. 25 శాతం అమ్మకాలు ఈ బ్రాండ్ల నుంచే ఉన్నట్లు తెలుస్తోంది.మద్యం అమ్మకాల్లో రూ.99కే బ్రాండ్ కే డిమాండ్ పెరిగిందని... మొత్తం అమ్మకాల్లో సుమారు 25 శాతం మేర ఈ బ్రాండ్ మద్యం అమ్మకాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీలో 99 రూపాయల మద్యానికి డిమాండ్ పెరుగుతున్న క్రమంలో ఇతర కంపెనీలు కూడా ఈ రకం మద్యం తయారీకి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే.. తక్కువ ధర బ్రాండ్ల మద్యం అమ్మకాలు పెరగటంతో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గుతున్నట్లు ఎక్సైజ్ తెలిపింది.రానున్న రోజుల్లో 99 రూపాయల మద్యం అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు అధికారులు. ఇతర కంపెనీలు కూడా ఈ రకం మద్యం తయారీకి సన్నాహాలు చేస్తున్న క్రమంలో డిమాండ్ కి తగిన రేంజ్ లో సరఫరా ఉంటుందని అంటున్నారు అధికారులు.

# నెహ్రూ కప్ చారిత్రాత్మకమైంది.

- తోటమల్ల బాలయోగి, నెహ్రూ కప్ వ్యవస్థాపకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,** భద్రాచలంలో ప్రతి ఏటా నిర్వహించే నెహ్రూ కప్ చారిత్రాత్మకమైందని నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి వ్యాఖ్యానించారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెహ్రూ కప్ మూడు దశాబ్దాలుగా ఏజెన్సీలో సుందర స్వప్నంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాక భారత దేశంలోనే భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరు మీదుగా 29 సంవత్సరాల పాటు టోర్నమెంట్ నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. ఇందుకు కారణం భద్రాచలం క్రికెట్ ప్రేమికులే అన్నారు. నెహ్రు కప్ నిర్వహణ ద్వారా ఎంతో మంది యువతి, యువకులు తమ క్రికెట్ నైపుణ్యాన్ని పెంపొందించు కొని ఉన్నత స్థానాలను అధిరోహించారని తెలిపారు. ప్రస్తుతం భారత మహిళ అండర్ 19 జట్టులో ఆడుతున్న గొంగడి త్రిష కూడా నెహ్రూ కప్ నుంచి స్ఫూర్తి పొందిందని వెల్లడించారు. అదే విధంగా ఇటీవల హైదరాబాద్ హెచ్.సి.ఏ జట్టుకు ఎంపికైన విద్వాన్ తదితరులకు కూడా నెహ్రూ కప్ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రసిద్ధ పుణ్య క్షేత్రంలో నెహ్రూ కప్పు ది ఒక పెద్ద రికార్డు అని, ఇన్నాళ్లపాటు ఈ టోర్నమెంట్ జరగటానికి స్థానికుల సహాయ సహకారాలు మరువలేనివి అని అన్నారు.

నెహ్రూ కప్ ను విజయవంతం చేయండి :
ఎస్.కె అజీమ్, నెహ్రూ కప్ గౌరవ సలహాదారులు

భద్రాచలం పుణ్యక్షేత్రానికి మరింత శోభను తెచ్చిన నెహ్రు కప్ విజయవంతానికి అందరూ కృషి చేయాలని నెహ్రూ కప్ గౌరవ సలహాదారులు ఎస్కె అజీమ్ కోరారు. నెహ్రూ కప్ స్నేహత్వానికి, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలిచిందన్నారు. ఈ టోర్నమెంట్ లో ఆడటం ద్వారా ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి రావడం జరిగిందని వెల్లడించారు. నెహ్రూ కప్ మ్యాచ్ లను చూసేందుకు పెద్ద ఎత్తున క్రికెట్ అభిమానులు భద్రాచలం తరలిరావాలని కోరారు.

ఆదివారం నుంచి క్రికెట్ పోటీలు : దాట్ల శ్రీనివాసరాజు,
నెహ్రూ కప్ ప్రధాన కార్యదర్శి

డిసెంబర్ 29 నుంచి జనవరి 5 వరకు ఈ ఏడాది నెహ్రూకప్ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నెహ్రు కప్ ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు తెలిపారు. ఈనెల 27 నుంచి టోర్నమెంట్ జరగాల్సి ఉన్నప్పటికీ వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో 29వ తేదీకి మార్చడం జరిగిందన్నారు. ఎప్పట్లాగానే నెహ్రూ కప్ నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. భద్రాచలం ఏజెన్సీకి వన్నెతెచ్చిన టోర్నమెంటు నెహ్రూ కప్ అని వ్యాఖ్యానించారు

రసవత్తరంగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు : ఎస్ కే సలీం,
నెహ్రూ కప్ కన్వీనర్

నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, సమీప ఛత్తీస్గఢ్ నుంచి రాష్ట్రం నుంచి కూడా పేరుందిన క్రికెట్ జట్లు ఈసారి టోర్నమెంట్లో పాల్గొంటున్నాయని నెహ్రూ కప్ కన్వీనర్ ఎస్ కే సలీం తెలిపారు. ఈ ఏడాది 21 టీములకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే మైదానాన్ని సిద్ధం చేశామని తుది ఏర్పాట్లపై నిమగ్నమైనట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్మలూరు శ్రీనివాసరావు, కోశాధికారి కుంచాల సదానందం (సిద్ధు) సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తోటమల్ల సురేష్ బాబు, విద్యాసాగర్, పూణెం ప్రదీప్ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# భద్రత నియమాలు పాటించాలి.

ఎం వి ఐ సంఘం వెంకట పుల్లయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,** బూర్గంపాడు మండలం సారపాక ఐ టి సి రా మెటీరియల్ సి సి ఏ ఆఫీస్ నందు భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట్ పుల్లయ్య భద్రతా నియమాల పట్ల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనకు ఘనంగా స్వాగతం పలికిన ఐటీసీ అధికారులు .తొలత మొక్కలు నాటి మొక్కలు ప్రతి ఒక్కరు కూడా ఏదో ఒక సందర్భంలో ఒక్క మొక్కను ప్రతి ఒక్కరు నాటాల ని పిలుపునిచ్చారు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనిషి ప్రాణం ఎంతో ముఖ్యమైనదని, వాహనాలు నడిపేటప్పుడు తప్పని సరిగా భద్రత నియమాలు పాటించాలని అప్పుడే ప్రమాదాలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందని ప్రమాదం జరిగితే ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం మొత్తం కూడా సర్వం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి భద్రత ఏ విధంగా పాటించాలో వివరించారు. ప్రతి ఒక్కరు కూడా వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు హెల్మెట్ నియ మని బంధనలు ఆచరించాలని అప్పుడే ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని సూచించారు.

## పరవాడ మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతంగా పూర్తి చేయాలి గండి బాబ్జీ



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 27 :** ఆంధ్రప్రదేశ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్,పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మరియు విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరారు.పరవాడ మండలంలో కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. పరవాడ మండల తెలుగుదేశం పార్టీ కార్యలయం పర్యవేక్షణకు విచ్చేసారు. ఈ కార్యక్రమంలో పైల జగన్నాధరావు మాజీ జడ్పీటీసీ, మాసవరపు అప్పల నాయుడు ఎక్స్ ఎంపీపీ , వియ్యపు చిన్నా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కన్నూరు వెంకట రమణ సర్పంచ్ , గొర్లి కనకారావు ఎక్స్ సర్పంచ్ ,ఇందల కొండల రావు, ఓమ్మి వెంకటరావు ఎంపీటీసీ,సూరాడ బంగార్రాజు ఎంపిటిసి , సారిపల్లి జోగి నాయుడు ఎక్స్ ఎంపీటీసీ , బొడ్డపల్లి అప్పారావు ఎక్స్ సర్పంచ్ , రాయవరపు దేవుడు ఎక్స్ సర్పంచ్ , యాసరపు కనకారావు ఎక్స్ ఎంపీటీసీ వర్రీ వసంత రావు ఉప సర్పంచ్ , పైలా రామ చంద్ర రావు, మచ్చా శివకుమార్ వార్డ్ అధ్యక్షులు , పైల చిన్నక్క నాయుడు తెలుగు యువత అధ్యక్షులు , గంటల పైడిరాజు ఎక్స్ ఎంపీటీసీ లాల%శీ% ఈశ్వరరావు ఎక్స్ ఎంపీటీసీ , కె .ఆర్ .కె రాజు ,జాజులు చిన్నారావు, ఆర్సి అప్పారావు, కరణం అప్పారావు, బండారు ముసిలినాయుడు ,ఎం .ఎం . నాయుడు, బలి రెడ్డి అప్పారావు, ఓమ్మి అప్పారావు , బైలపూడి రాజు, మొల్లి గంగాధర్ ,చుక్కా వెంకటరావు, పైల మహేశ్, కారుకొండ పూర్ణ, గొర్లి సామినాయుడు, గొర్లి రామారావు, షేక్ మదీనా, పైలా ముత్యాల నాయుడు,మొల్లి బాలాజీ, మరియు ఈ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దివ్య జనని శారదా మాత జయంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా విల్లూరి భాస్కర్ రావు చేతుల మీదుగా వివేకనంద ట్యూషన్ విద్యార్థులకు, పుస్తకాలు అన్నదాన కార్యక్రమం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 27 :** దివ్య జనని అమ్మ శారదా మాత జయంతి వేడుకలను వివేకానంద సంస్థ వారు ఘనంగా నిర్వహించారు. 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి. భాస్కర రావు మాత చిత్రపటానికి పూలమాలను సమర్పించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ, భగవాన్ రామకృష్ణ పరమహంస సతీమణి. సాక్షాత్తు కాళీమాతనే దర్శించుకున్న దివ్య జనని అమ్మ శారదా మాత. అమ్మ శారద మాతను రామకృష్ణ పరమహంస వారు ఎప్పుడు కాళికాదేవి స్వరూపునిగా పూజించేవారు. శారదా దేవి రామకృష్ణ పరమహంస బోధనలు భావితరాలకు అందించడంలో, రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ల విస్తరించడంలో ముఖ్య పాత్ర పోషించారు. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యులు శ్రీ స్వామి వివేకానంద ఆధ్యాత్మిక బోధనలను విస్తరింప చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు, ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన పల్లా శ్రీనివాసరావు

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 27 :** ఆర్థిక సంస్కరణ ద్వారా భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి వెలుగతిన మేధావి భారత మాధవి ప్రధానమంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్ అని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస రావు అన్నారు ఈరోజు పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్. జనసేన రాష్ట్ర నాయకులు గంధం వెంకటరావు. బీసీ సెల్ నియోజవర్గ ఇన్చార్జ్ తమిరీ. శివప్రసాద్. గాజువాక నియోజకవర్గం టిడిపి నాయకులు నంబరు సింహాద్రి. బీసీ నాయకులు నెల్లి సాధురావు. రట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధానికి బార్ ఘన నివాళి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 27,** దేశానికి రెండుసార్లు ప్రధానమంత్రి గా సేవలందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఘనంగా నివాళులర్పించింది. అధ్యక్షుడు లక్కినేని సత్య నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదుల అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా రెండు నిమిషాల మౌనం పాటించారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ, "డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి దిశగా కొత్త పుంతలు తొక్కించిన నాయకుడు. ఆయన సేవలు భారత దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తాయి," అని పేర్కొన్నారు.కార్యక్రమంలో న్యాయవాదులు కె. పుల్లయ్య, సింగు ఉపేందర్, మునిగడప వెంకటేశ్వర్లు, కె.వి. శేషవతారం, మారపాక రమేష్ తదితరులు పాల్గొని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు.

బార్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, కార్యదర్శి ఎం.ఎస్.ఆర్. రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు దూదిపాల రవి, ఎం.డి. సాదిక్ పాషా, నల్లమల్ల ప్రతిభ, ఎస్. ప్రవీణ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏడు రోజులు సంతాప దినాల తో పాటు జాతీయ పతాకాన్ని అవనతం చేయాలి.

ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27**

భారత మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించినందున తెలంగాణ రాష్ట్ర సి ఎస్ శాంతి కుమారి ఆదేశానుసారం, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ సూచనల మేరకు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పిస్తూ ఏడు రోజులు సంతాప దినాలతో పాటు జాతీయ పతాకాన్ని అవనతం చేయాలని ఆదేశాలు రావడం జరిగిందని ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ అన్నారు.

శుక్రవారం ఐటీడీఏ ఆవరణలో జాతీయ పతాకాన్ని అవనీతం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి 12 గంటల సమయంలో అకాల మరణం చెందడంతో తెలంగాణ ప్రభుత్వం ఆయనకు సంతాప సూచకంగా ఏడు రోజులు సంతాప దినాలతో పాటు జాతీయ పతాకం అవనతం చేయాలని సి ఎస్ ఆదేశించడంతో ఐటీడీఏ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవనతం చేయడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐ డి డి ఏ కార్యాలయం సిబ్బంది శివానంద్, బిక్ష, భాస్కర్, పవన్, కళ్యాణ్, తులసి, సూర్యకాంతం, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఎటపాక వైఎస్ఆర్సిపి నాయకులు.

గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వర్యులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో పెంచిన విద్యుత్ ఛార్జీల కు నిరసనగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో విద్యుత్ సబ్ స్టేషన్ లు ముట్టడిలో భాగంగా రంపచోడవరం నియోజకవర్గంలో గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు మరియు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మరియు అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజల సమక్షంలో విద్యుత్ సబ్స్టేషన్ను ముట్టడించి, రాష్ట్ర ప్రజల మీద పడ్డ విద్యుత్ భారాన్ని వెంటనే తగ్గించాలని,,, ఎస్సీ ఎస్టీల కు ఇస్తున్నటువంటి 200 యూనిట్ల సబ్సిడీని మళ్లీ తిరిగి పునరుద్ధరించాలని, మరియు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం వెంటనే సూపర్ సిక్స్ పథకాలను హామీ చేయాలని, వంటి నినాదాలు చేసి వెంటనే విద్యుత్ చార్జీలను తగ్గించాలని రంపచోడవరం సబ్ స్టేషన్ డిఇకి ప్రజల సమక్షంలో అనంత బాబు మరియు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వినద పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, నెల్లిపాక ఎంపీటీసీ బూరం అంజలి ,,జిల్లా కార్యదర్శి, దామెర్ల రేవతి, రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు, శీలం నాగేశ్వరరావు, ( వైఎస్ఆర్సిపి మండల నాయకులు) గుడిమల్ల నాగలక్ష్మి ( మండల మహిళా కార్యదర్శి) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దార్శనికత.. భావితరాలకు స్ఫూర్తిదాయకం.

- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆర్థిక సంస్కరణల సారధికి ఘన నివాళి

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** విజ్ఞానం, వినయం కలిగిన అత్యంత విశిష్ట నేత భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని.. దేశ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను సమూలంగా మార్చివేసిన గొప్ప దార్శనికుడు అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ%రెడ్డి అన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, తదితర నేతలతో కలిసి శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి.. ఘన నివాళులు అర్పించారు. రెండు నిమిషాలపాటు మౌనం పాటించి సంస్కరణాల పితామహుడికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక మంత్రిగా, ఆపై పదేళ్లపాటు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి.. దేశాన్ని ద్రవ్యోల్బణ గండం నుంచి గట్టెక్కించారని, దేశ పురోభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు.

కీలక చట్టాలకు ఆద్యులు

2004లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక.. మన్మోహన్ సింగ్ పదేళ్లపాటు ఆర్థిక వ్యవస్థకు దిశా నిర్దేశం చేశారని, సంక్షేమానికీ పెద్దపీట వేశారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా.. కోట్లాదిమంది పేద ప్రజలకు పని చూపించి.. వారి ఆకలి బాధలు తీర్చారని అన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసం.. 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని గుర్తు చేశారు. విద్యాహక్కు చట్టం, భూసేకరణ చట్టాలతో ప్రజలకు మేలు జరిగేలా చూశారని అన్నారు. మన్మోహన్ సింగ్ ముందుచూపు ఉన్న నేత అని, మచ్చలేని విశిష్ట నేతను కోల్పోవడం ఎంతో బాధాకరమని ఎంపీ ఈ సందర్భంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో..: మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కొప్పుల చంద్రశేఖర్, సంతోష్ కుమార్, మంకెన వాసు, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, దీపక్ చౌదరి, దుంపల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఐ డి ఓ సి కార్యాలయంలో జాతీయ పతాకం ఆవనతం.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), డిసెంబర్ 27,**
ప్రఖ్యాత ఆర్థికవేత్త మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఏడు రోజుల పాటు సంతాప దినాలను ప్రకటించింది. దీనిలో భాగంగా సి ఎస్ శాంతి కుమారి ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచన మేరకు ఐ డి ఓ సి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అవనతం చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందన్నారు. తీవ్ర ఆర్థిక సంక్షోభ సమయంలో దేశాన్ని ఒంటిచేత్తో ఒడ్డెక్కించారు అని అన్నారు. ప్రపంచాన్ని కుదిపేసిన తీవ్ర మాంద్యం పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ చెక్కు చెదరలేదంటే దాని ప్రధాన కారణం మన్మోహన్ సింగ్ అనుసరించిన విధానాలే ప్రధాన కారణం అని తెలియజేశారు

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు శ్లాఘనీయం..

మాజీ %మీరాూ% డాక్టర్ బాణోత్ చంద్రావతి..



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం డిసెంబర్ 27...**
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి తీరని లోటు అని. మన్మోహన్ సింగ్ మన దేశానికి అందించిన సేవలు శ్లాఘనీయమని మాజీ %మీరాూ% డాక్టర్ బానోత్ చంద్రావతి అన్నారు. వివిధ హెూదాల్లో దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు.దేశం ఓ విశిష్ట వ్యక్తిని కోల్పోయిందని అమె అన్నారు.
మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26వ తేదీన పంజాబ్ లో జన్మించారు.. అనారోగ్యంతో బాధపడుతూ 2024 డిసెంబర్ 26వ తేదీన మృతి చెందారని అన్నారు. 2004 - 2014 వరకు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా పనిచేశారని, 1991 అక్టోబర్ నుంచి 2019 జూన్ వరకు అస్సాం నుంచి రాజ్యసభ సభ్యునిగా, 2019 ఆగస్టు నుంచి 2024 ఏప్రిల్ వరకు రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యునిగా పనిచేశారని తెలిపారు.
భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర వహించారని పేర్కొన్నారు..దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందని ఎక్స %ఎశ్రీఖ% డాక్టర్ బానోత్ చంద్రావతి అన్నారు. ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు దిశానిర్దేశం చేశారు. ఆయన రాజకీయ జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయంలోనే నెరవేరిందని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రకటన చేశారని ఆమె గుర్తు చేశారు.. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం – అమెరికా పౌర అణు ఒప్పందంపై సంతకం చేశారు.
దేశంలో పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారని తెలిపారు.
అధికారులు గుట్టుగా ఉంచే సమాచారాన్ని సామాన్యులు సైతం పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని 2005లో తీసుకు వచ్చింది కూడా మన్మోహన్ సింగే అని చెప్పారు. ప్రతి భారతీయ పౌరుడికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించాలనే లక్ష్యంతో మన్మోహన్ సింగ్ హయంలో ఆధార్ పథకం ప్రారంభించారని తెలిపారు. ఆయనకు మాజీ %మీరాూ% డాక్టర్ బాణోత్ చంద్రావతి ఘన నివాళులు అర్పించారు..

# మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి పొంగులేటి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాయలంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాళులు అర్పించారు. మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వివిధ హెూదాల్లో దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. దేశం ఓ విశిష్ట వ్యక్తిని కోల్పోయింది. మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26వ తేదీన పంజాబ్ లో జన్మించగా, అనారోగ్యంతో బాధపడుతూ 2024 డిసెంబర్ 26వ తేదీన మృతి చెందారు. 2004 - 2014వరకు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా పనిచేశారు. 1991 అక్టోబర్ నుంచి 2019 జూన్ వరకు అస్సాం నుంచి రాజ్యసభ సభ్యునిగా, 2019 ఆగస్టు నుంచి 2024 ఏప్రిల్ వరకు రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు. భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర వహించారు. దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఆర్థిక వేత్తగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక మంత్రిగా దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు దిశానిర్దేశం చేశారు. ఆయన రాజకీయ జీవితం, వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయి. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయంలోనే నెరవేరింది. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రకటన చేశారు. 2008లో చారిత్రాత్మకమైన భారతదేశం – అమెరికా పౌర అణు ఒప్పందం పై సంతకం చేశారు. దేశంలో పేదవాళ్ల ఆకలి తీర్చేందుకు 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారు. అధికారులు గుట్టుగా ఉంచే సమాచారాన్ని సామాన్యులు సైతం పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని 2005లో తీసుకు వచ్చింది కూడా మన్మోహన్ సింగే. ప్రతి భారతీయ పౌరుడికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించాలనే లక్ష్యంతో మన్మోహన్ సింగ్ హయంలో ఆధార్ పథకం ప్రారంభించారు. ఇప్పుడు అన్నింటికీ ఆధారం ఆధార్ కార్డే అయింది.

# జిల్లా సమగ్రాభివృద్ధికి ఉద్యమాలు........!

- ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లా అభివృద్ధి శూన్యం.
- జిల్లాను ఎండబెట్టి పక్క జిల్లాకు నీళ్లు తీసుకు వెళ్ళటం సరైనది కాదు......!
- ఐదు పంచాయతీలు కలపడంతో పాటు కరకట్ట పునర్మానం చేపట్టాలి.
- అమరవీరుల త్యాగ స్ఫూర్తితో జిల్లా కార్యదర్శి గా బాధ్యతలు.....!
- పాత్రికేయుల సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు......!




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రాజీ లేని పోరాటాలు నిర్వహించాలని సిపిఐ ఎం జిల్లా మూడో మహాసభ తీర్మానం చేసిందని జిల్లా సమగ్రబ్ది కోసం ప్రణాళిక బద్ధంగా ఉద్యమించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారి భద్రాచలం పర్యటనకు వచ్చిన మచ్చ వెంకటేశ్వర్లు శుక్రవారం స్థానిక చంద్రరావు భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలపై పాత్రికేయులతో మచ్చ మాట్లాడారు.

**ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యం.....!**

ఉమ్మడి ఖమ్మం జిల్లాకి ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పేరుతో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి ఉపయోగ మాత్రం శూన్యంగా ఉందని సంవత్సరకాల పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుగా జిల్లా పరిస్థితి తయారైందని మచ్చ ఆరోపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలలో హడావుడి తప్ప అభివృద్ధి మాత్రం కనిపించడం లేదని భద్రాచల అభివృద్ధికి ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని అన్నారు. అసంపూర్తిగా పూర్తయిన డబుల్ బెడ్ రూములు నత్త నడకన సాగుతున్న ఇందిరమ్మ సర్వే అందరికీ అందని సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి మాటే కనపడటం లేదని అన్నారు.

**జిల్లాను ఎండబెట్టి పక్క జిల్లాకు నీళ్లు తరలించడం సరైనది కాదు.....!**

స్థానికంగా ఉన్న నీటి వనరులని సద్వినియోగం చేసుకొని జిల్లాని సస్యశ్యామలం చేయాల్సిన పాలకులు ఈ ప్రాంతాన్ని ఎండబెట్టి మన నీటిని పక్క జిల్లాలకు తరలించటం సరైనది కాదని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టుతో ఈ ప్రాంత రైతులు నష్టపోతే ఆ నీళ్లను వేరే జిల్లాకు తరలించి చప్పట్లు కొట్టుకోవటం జిల్లా ప్రజలను మోసం చేయటమేనని స్పష్టం చేశారు. ఇక్కడ లభించే సహజ వనరులతో మొదటి ప్రాధాన్యత ఈ జిల్లాకి దక్కాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

**రామాలయ అభివృద్ధితోపాటు కరకట్టను పునర్మించాలి**

పర్యాటక కేంద్రంగా భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి దేవస్థానాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఆ అభివృద్ధితో నిర్వాసితులౌ తున్న స్థానికులకు నష్టపరిహారాన్ని అందించి ప్రత్యాన్మాయ ఏర్పాట్లను చూపించాలి. అదేవిధంగా రామాలయ అభివృద్ధితో పాటు కరకట్ట ఎత్తు పొడవు పెంచడంతో పాటు రిటర్నింగ్ వాల్ నిర్మించి ముంపు నుండి భద్రాచలం పట్టణాన్ని కాపాడాలనీ. ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలను తెలంగాణలో తీసుకొస్తామని పార్లమెంట్ ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకొని ఐదు పంచాయతీలను తిరిగి తీసుకొచ్చేందుకు అన్ని పక్షాలను కలుపుకొని ప్రభుత్వ పెద్దలు ఉద్యమానికి ముందుకు రావాలని అన్నారు.

అమరవీరుల త్యాగస్ఫూర్తితో జిల్లా కార్యదర్శి బాధ్యతలు

ఉద్యమాలలో ఏ స్థాయికి ఎదిగిన భద్రాచలం బిడ్డగానే గర్విస్తానని,ఈ ప్రాంత అమరవీరుల త్యాగస్ఫూర్తితో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాధితులను స్వీకరించాను. అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలను విస్తృతం చేసి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాఅని. 400 మంది ప్రతినిధులు పాల్గొన్న జిల్లా మూడో మహాసభలో కార్యదర్శి తోపాటు నూతన కార్యదర్శి వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొని బృహత్రా బాధ్యతను మాపై మహాసభ పెట్టిందన్న విషయాన్ని మర్చిపోకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు ఈ పత్రికల సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మరో జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘననివాళులర్పించిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 27,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవనం నందు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ భారతదేశానికి రెండు పర్యాయాలుగా ప్రధానిగా సేవలందించి ఆర్థికమంత్రిగా ఆర్థికమంత్రిత్వశాఖ ప్రధాన సలహాదారుగా, కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి అత్యున్నతస్థాయి బాధ్యతలు నిర్వహించి...దేశానికి గొప్ప ఆర్థిక సంస్కరణలను, సేవలనందించి గతరాత్రి దివికెగిన మహనీయుని పవిత్రాత్మకు శాంతిచేకూరాలని అశ్వాపురం మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మృతిపట్ల మౌనంపాటించి, ఘననివాళులర్పించిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవ్ రెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, తూము రాఘవులు, ఆవుల రవి, మట్ట వీరభద్రారెడ్డి,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, కిలారి శేషగిరి, మేకల అంజి బాబు, కొరసా కృష్ణ, గడల చలపతిరావు, రావులపల్లి నరసింహారావు, మురికిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు సాంకేతిక విద్య వృత్తి నైపుణ్యత అవసరం - డా. కె.వి కృష్ణా రావు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ఖమ్మం నగరంలోని సమర్ధానం దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ నేటితో ముగియడం తో ఈరోజు విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కె.వి. కృష్ణారావు, సమర్ధానం దివ్యాంగుల సంస్థ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ అవసరమని ఇవి కలిగినప్పుడే మంచి సంస్థల్లో ఉద్యోగాన్ని సాధించవచ్చు అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇలాంటి శిక్షణ తీసుకోవడం వల్ల ఆత్మ స్థైర్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో విద్యార్థులకు సహకరించిన శిక్షణా కేంద్రం నిర్వాహకులను అధ్యాపకులను అభినందించారు . ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కంప్యూటర్ విద్య ప్రతి ఒక్కరికి అవసరమని భవిష్యత్తులో జరగబోవు పోటీ పరీక్షలు కంప్యూటర్ లో మాత్రమే జరుగుతాయని ప్రతి ఒక్కరికి కంప్యూటర్ విద్య యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని సమర్ధానం దివ్యాంగుల సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ మంది మహిళలకు కంప్యూటర్ విద్యను అందించి వారి కాళ్ళ మీద వారు నిలబడేలా చేయాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టామని ఖమ్మం నగరంలో ఏర్పాటుచేసిన శిక్షణా కేంద్రం నందు విద్యార్థులు మూడు నెలల శిక్షణను పూర్తిచేసుకుని 18 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలను ఎదుర్కొని ఉద్యోగాలను సాధించారని తెలియచేయుటకు సంతోషిస్తున్నాము అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్




అసోసియేషన్ చైర్మన్ కోడిరెక్క ఉమాశంకర్ , కోశాధికారి అవులూరి సౌమ్య , వెర్సటైల్ ఐటి సొల్యూషన్స్ మేనేజర్ కల్లెపు అఖిల , కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ సతీష్ , అధ్యాపకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సభలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 27,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ లో మణుగూరు మండల అధ్యక్షుడు పిరినకి నవీన్ అధ్యక్షతన నిర్వహించిన భారతదేశపు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సభలో పాల్గొని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. అనంతరం ఎమ్మెల్యే పాయం కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పాయం మాట్లాడుతూ
ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దిర్బ్రంతిని గురి చేసిందని దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణం పూడ్చలేనిదని అన్నారు మన్మోహన్ సింగ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు కురపాటి సౌజన్య, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ గారు స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

# కార్మికుల వెతనాలు వెంటనే చెల్లించాలి, సి ఐ టీ యు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి





**డిసెంబర్ 27 ( సీ కే న్యూస్) చేగుంట**
మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సి ఐ టీ యు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వించారు, అనంతరం
మీడియా సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి మరియు కార్మికుల వెతనాలు చెలించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి మండలం సి ఐ టీ యు అధ్యక్షులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. కనీస వేతనం 26, వేలు నిర్ణయించాలి.

- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 27,** మణుగూరు: -గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతన 26,000 నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామపంచాయతీ వర్కర్స్ టోకెన్ సమ్మె సందర్భంగా మణుగూరు మండల కేంద్రంలో సమ్మె నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఏ. జె రమేష్ పాల్గొని మాట్లాడుతు గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని వేతనాలకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని ప్రతి కార్మికునికి ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్ సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు, రంగా, సదానందం, రాములు బొల్లం రాజు, కోడి నరసింహారావు, రమేష్, సాగర్ యూనియన్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి....!

- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్.
- భద్రాచలంలో పంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె ప్రారంభం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 27,**
గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పనికి తగ్గ వేతనం చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు రెండు రోజుల టోకెన్ సమ్మెలో భాగంగా మొదటి రోజు సమ్మె శిబిరాన్ని ప్రారంభించిన ఏ జె రమేష్ మాట్లాడుతూ. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల కనీస వేతనాల సమస్యను పరిష్కరించలేదని, అలాగే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయలేదని, కనీస వేతనం 18000 రూపాయలు ఇవ్వలేదని, కార్మికులకు రక్షణ కల్పించే విధంగా చట్టాలను మార్చలేదని ,ఈ విధానాలను నిరసిస్తూ గతంలో జరిగిన సమ్మెలో భాగంగా ఆనాడు ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే మీ డిమాండ్లన్నీ పరిష్కరిస్తామని అందరినీ పర్మినెంట్ చేస్తామని కనీస వేతనాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన సంవత్సరం గడిచిన గాని ఏమాత్రం ఇది సమస్యలను పరిష్కరించుకొని పరిష్కరించే పరిస్థితి కనపడతారు లేదని అన్నారు. ప్రభుత్వ మోసపూరిత వైఖరి నిరసిస్తూ రెండు రోజులు సమ్మె చేయవలసి వస్తుందని తెలిపారు. భవిష్యత్తులో పంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కారం కాకపోతే నిర్వాదిక సమ్మె కు దిగుతామని హెచ్చరించారు. ,ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షత వహించారు గత రాత్రి చనిపోయిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఎం బి నర్సారెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించినారు భారతదేశానికి 10 సంవత్సరాలు ప్రధాన మంత్రిగా చేసి అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాభివృద్ధిలో కీలకంగా ఉపయోగపడినారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు నాయకులు అంబాజీరత్నం గ్రామ పంచాయతీ కార్మికులు మనోజ్ రెడ్డి, పెదబాబు, శ్రీను ,భాను, విజయ, సుశీల ,పీ రమ్య, కృష్ణ, అనేక మంది కార్మికులు పాల్గొన్నారు

# ..మాజీ ప్రధాని మనోహన్ సింగ్ మృతి.







- కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు.
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి.

**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 27.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో.
కీర్తిశేషులు డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి. పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించినారు. మీడియా ద్వారా మాట్లాడుతూ. భారత మాజీ ప్రధాని. ఆర్థిక నిపుణులు. దేశ ఆర్థిక వ్యవస్థను. ప్రపంచ దేశాలతో పోటీపడే స్థాయికిపెంచిన అపరం మేధావి అని ఆయన మరణము. కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. అని మండల నాయకులు మాట్లాడినారు.
ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి. కనుకల కిష్టయ్య. నూతి రమేషు. నీరజారెడ్డి. వెంకట పాపిరెడ్డి. పలుసం సతీష్. పబ్బు ఉపేందర్ బోసు. కాసుల వెంకన్న. బత్తిని లింగయ్య. చెరుకు శివయ్య గౌడ్. ఈతాపు రాములు. కొండూరు భాస్కర్. రేఖల ప్రభాకర్. తుమ్మల శ్రీనివాస్. పల్లెర్ల రాజు .బత్తిని సహదేవు. బత్తిని వరుణ్. మైసొల్ల ప్రవీణ్. ఉక్కుర్తి స్వామి. బత్తిని సత్యనారాయణ. గజ్జల అమర్ మల్లికార్జున్. తిరుపతయ్య. పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురి అయిన పాల్వంచ వర్తక సంఘం అధ్యక్షులు పెండ్యాల ను పరామర్శించిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,** ఇటీవల అనారోగ్యానికి గురిఅయి, చికిత్స పొందుతున్న పాల్వంచ వర్తక సంఘం అధ్యక్షులు పెండ్యాల కృష్ణమూర్తి ని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. శుక్రవారం గట్టాయి గూడెం లోని ఆయన స్వగృహంలో పెండ్యాలను కలుసుకొని జబ్బు వివరాలను, చికిత్స విధానాన్ని కొత్వాల అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, వై వెంకటేశ్వర్లు, సందు ప్రభాకర్, కాపర్తి వెంకటాచారి, జర్పుల లింగ్యా నాయక్, స్టోర్ రామారావులి, తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి బాధాకరం నివాళులర్పించిన పినపాక కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం27,** భారతదేశ మాజీ ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మన్మోహన్ సింగ్ మృతి పట్ల పినపాక మండల కాంగ్రెస్ కమిటీ విచారం వ్యక్తం చేసింది. శుక్రవారం పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామనాధం మాట్లాడుతూ.. భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుండి నడిపించిన ఒక మహనీయుని కోల్పోవడం భారతదేశ ప్రజలకు దురదృష్టకరమని అన్నారు. భారత ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఎన్నో ప్రతిష్టాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చారని, భారతదేశాన్ని ఆర్థిక రంగంలో అగ్రగామిలో ఉంచారని కొనియాడారు. ఆయన అకాల మరణం చాలా బాధాకరమని, కాంగ్రెస్ పార్టీకి దేశానికి తీరనిలోటని అన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జక్కా వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు గీద సాయి బాబు, గొంది రాధ,. బయ్యారం మాజీ సర్పంచ్ బొగ్గం నాగమణి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, అచ్చ నవీన్, ఉడుముల లక్ష్మిరెడ్డి, మాటూరి ప్రవీణ్, బోడ లక్ష్మణ్ రావ్, సతీష్, జనార్ధన్, కొండేరు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పార్టీకి తీరని లోటు - మాజీ ఎంపిటిసి కమటం నరేష్.

మొండికుంట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ కు నివాళి



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 27,** అశ్వాపురం : మొండికుంట గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు మాజీ ఎంపిటిసి కమటం నరేష్ మాట్లాడుతూ అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ భారతదేశానికి రెండు పర్యాయాలుగా ప్రధానిగా సేవలందించి ఆర్థిక మంత్రిగా...ఆర్థికమంత్రిత్వశాఖ ప్రధాన సలహాదారుగా, కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి అత్యున్నతస్థాయి బాధ్యతలు నిర్వహించి...దేశానికి గొప్ప ఆర్థిక సంస్కరణలను, సేవలనందించి గతరాత్రి దివికెగిన మహనీయుని పవిత్రాత్మకు శాంతిచేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండబత్తుల ఉపేందర్, కొప్పుల శ్రీనివాసరెడ్డి, తోట నాగయ్య, నర్సయ్య, రమణారెడ్డి, చెన్నూరి వీరభద్రమ్, కుసుకుంట్ల శ్రీనివాసరెడ్డి, గంగారెడ్డి, పినికేశి, గొడుగు వెంకన్న, శ్రీనివాసరెడ్డి, తిప్పరెడ్డి రామిరెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, వేణు, రాజశేఖర్ రెడ్డి, భిక్షం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## మొగిలిపాక గ్రామంలో.నూతనంగా శ్రీ ఆంజనేయస్వామి శివాలయం. గుడి కమిటీ ఎన్నిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 27.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి.గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ సమక్షంలో.
నూతనంగా శ్రీ ఆంజనేయ స్వామి శివాలయం గుడి కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా.
ముద్దసాని లక్ష్మారెడ్డి. ముద్దసాని జయసింహారెడ్డి. ముద్దసాని మంజుల. జడిగే వెంకన్న. మొగిలి పాక పరాశ రాములు. ను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.
ఎన్నికైన కమిటీ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి. గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో.స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డినీ వెళ్లి కలవడం జరిగింది. గుడి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి రావలసిందిగా ఎమ్మెల్యేను ఆహ్వానించినారు.. ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానం చేసినారు. .. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి. ముద్దసాని రామచంద్ర రెడ్డి. అంజిరెడ్డి. నవీన్ రెడ్డి.రాజశేఖర్ రెడ్డి.పాల్గొన్నారు.

## మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి నివాళులర్పించిన యువజన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు : మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజుడిసెంబర్ : 27:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద భారతరత్న అవార్డు గ్రహీత ఆర్థికవేత్త మాజీ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్.మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా భారత ప్రధానిగా 10 సంవత్సరాలు పాలించిన మహా నాయకుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపకముగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
అనంతరం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశం ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న సమయంలో ఆర్థిక వ్యవస్థని గట్టి ఎక్కించిన మహా నాయకుడు ఆర్థికవేత్త అని ఆయన అన్నారు. భారత కాంగ్రెస్ పార్టీకి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీరని లోటు అని భారత ప్రధానిగా ఆయన చేసిన సంస్కరణ కొనియాడుతూ ఆయనకు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్,అసెంబ్లీ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి బుగ్గ ఉదయ్,మండల యూత్ ఉపాధ్యక్షులు మచ్చగిరి,ఎడవెల్లి అనిల్, మైసోళ్ళ నవీన్,అరుణ్, సోమేశ్, మచ్చగిరి,బిక్షపతి,రాపోలు శ్రీనివాస్, బాలు,నవీన్,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద పెండ్యాల ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**సీకే న్యూస్ డిసెంబర్ 27 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపేల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద పెండ్యాల నూతన గ్రామ కమిటీ ఎన్నిక సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆకారపు మురళీ మాదిగ , ఎంప్లాయిస్ ఆర్టీసీ రాష్ట్ర అధ్యక్షులు గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ జిల్లా అధికార ప్రతినిధులు పాల్గొని పెద్ద పెండ్యాల నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడ మైనది. అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ ,మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కమిటీల పునర్నిర్మాణంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం. జనవరి 27న హైదరాబాదులో జరుగు సభను ధర్మసాగర్ మండల కేంద్రంలోని గ్రామ గ్రామాన మాదిగ బిడ్డలు పెద్ద సంఖ్యలో మీటింగ్ కు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు,
ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు కొత్తపల్లి బిక్షపతి ,
ఆకారపు నరేష్,
చిలక రాజు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి , సింగపురం పవన్ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు, ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగినాయి. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, ఆకారపు దామోదర్ మాదిగ, అధికార, ప్రతినిధి కనకం ప్రవీణ్ మాదిగ, కార్యదర్శి గడం అవినాష్, ప్రధాన కార్యదర్శి గడం అరవింద్ మాదిగ , ప్రచార కార్యదర్శి రాజరపు మోజేశ్ , ఉపాధ్యక్షులు.మంద ప్రసాద్ మాదిగ, ఆకారపు అధిషేక్ మాదిగ, మునిగల శ్రీపల్ మాదిగ, సహాయ కార్యదర్శి మునిగాల భిక్షపతి మాదిగ, కమిటీ సభ్యులు, కొలుగురి బాబు, రాజారపు రత్నం
కార్యవర్గ సభ్యులు : ఆకారపు వినయ్,ఆకారపు రమేష్, ఆకారపు బాబు, ఆకారపు రాజు, ఆకారపు భవిత్ కుమార్, ఆకారపు భాస్కర్, ఆకారపు జోసఫ్, ఆకారపు ప్రశాంత్, ఆకారపు శరత్, గడ్డం రాజు, రజరపు ప్రవీణ్, రజారపు కిరణ్ , అబల గట్టయ్య, అబల మల్లయ్య, తదితరులను ఎన్నుకోవడం జరిగినది.

# సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్టైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, పెన్షన్ అదాలత్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,**కొత్తగూడెం ఏరియాలో జిఎం ఆఫీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఎం. కనకమ్మ సి.ఎం. పి .ఎఫ్ కమిషనర్ అధ్యక్షతన సి.ఎం.పి.ఎఫ్ ట్రైపార్టైట్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం మరియు పెన్షన్ అదాలత్ కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా మరియు కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏ ఐ టి యూ సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె గట్టయ్య, ప్రతినిధ్య సంఘం ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా సింగరేణి అదికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు లు ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ కార్యక్రమం పాల్గొన్నారు. ముందుగా ఎం. కనకమ్మ సి.ఎం.పి.ఎఫ్ కమిషనర్ కు ఏరియా జనరల్ మేనేజర్ పుష్ప గుచ్చంతో స్వాగతించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ సీఎం పిఎఫ్ ఆఫీస్ కమిషనర్ సహకారం తో పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తుల సీఎం పిఎఫ్ సెటిల్మెంట్ లను సకాలంలో వారికి అందజేయడం జరుగుతుందని అలాగే ఏరియా నందు ఉన్న ఎటువంటి కారణాల చేతనైన పరిష్కారం/ సెటిల్మెంట్ కానీ కేసులు ఏమైనా ఉంటే సంబంధిత అధికారి లేదా సిబ్బంది నేరుగా సీఎంపిఎఫ్ కార్యాలయం నందు సంప్రదించి వారి సేవలను వినియోగించు కోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే ఇటువంటి కార్యక్రమాలను తరచుగా ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలపై అవగాహన మరియు పరిష్కార మార్గాలు తెలుస్తాయని అన్నారు.
అలాగే నూతనంగా ప్రవేశపెట్టిన సి-కెర్స్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో చేయాలని అలా ప్రాసెస్ చేస్తున్నప్పుడు వస్తున్నా అవాంతరాలను గురించి చర్చించారు. పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగస్తుల సీఎంపిఎఫ్ రిఫండ్ మరియు పెన్షన్ అమౌంట్ ను త్వరితగతిన వారి యొక్క బ్యాంకులలో




క్రెడిట్ కావడానికి కావలసిన డాక్యుమెంట్లను మరియు సూచనలను సీఎంపిఎఫ్ కమిషనర్ సూచించారు.
అలాగే కొత్త సీఎంపిఎఫ్ నామినేషన్ పత్రాలను మార్చడం జరిగినదని, మార్చిన నామినేషన్ పత్రాలను సంబంధిత ఉద్యోగులకు అందజేయాలన్నారు. ఎవరైనా మార్చుకొని వారు ఉంటే వారు విధిగా అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. అదేవిధంగా పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి యొక్క సీఎంపిఎఫ్ క్లైమ్ ను సి-కేర్స్ పోర్టల్ ఆన్లైన్ పంపే ముందు వారియొక్క వివరములను సరిచూసుకొని సంబంధిత పత్రాలను ఆన్లైన్ లో పొందుపరచి పంపాలని అన్నారు.
అలాగే ఫార్మర్ ఆర్ సర్వైవర్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీని విధిగా జతపరచవలనని దీనివలన ఏదైనా కారణం వలన పదవి విరమణ పొందిన ఉద్యోగి మరణించి నట్లయితే వారి యొక్క నామిని అనగా భార్యకు పెన్షన్ చెల్లించడంలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన సెటిల్మెంట్ జరుగునని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న ఉద్యోగస్తుల పెన్షన్ మరియు సీఎంపిఎఫ్ రిఫండ్ గురించి సమస్యలను సంబంధిత మైన్స్ అండ్ డిపార్ట్మెంట్స్ ఉన్నతాధికారులు, సీనియర్ పిఓలు మరియు సంబంధిత సిబ్బందితో చర్చించారు.
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎంతో పాటు డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా, సీఎంపిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అదికారి చిరంజీవి మరియు సీఎం పిఎఫ్ ఆఫీస్ సిబ్బంది, మేనేజర్లు శ్యాంప్రసాద్, ఏం రామచంద్ర మురళి, సీనియర్ పిఓలు మజ్జి మురళి, కే. దేవదాస్, విజయ సందీప్, జి. సంఘమిత్ర, ఖలీల్, సిహెచ్ మౌనిక, ఆఫీసు సిబ్బంది సీనియర్ ఆసిస్టంట్ వి. వెంకట రమణ, సింగరేణి సేవ కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్ మరియు కొత్తగూడెం ఏరియాలోని అన్నీ మైన్స్ మరియు డిపార్ట్మెంట్ సంబందిత క్లారికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలి.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,** గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలియజేయడానికి మరియు జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి గిరిజనుల ఆచార వ్యవహారాలు దేవస్థానము కు వచ్చే భక్తులకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.
శుక్రవారం భద్రాచలంలోని గోదావరి కలకత్తా ప్రదేశాల ను సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులు సదాతీరే విధంగా మరియు గిరిజన కల్చర్ కు సంబంధించిన స్టాల్స్ ఏర్పాట్ల ప్రదేశాలను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10, 11 తేదీలలో జరుగు ముక్కోటి ఏకాదశి తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా భక్తులు అధికంగా వస్తుంటారని భక్తులు గోదావరిలో విహారయాత్ర చేసే విధంగా తేప్పలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా మత్స్యకారుల కు శిక్షణ ఇచ్చి తక్కువ రేట్ లో భక్తులు విహరించేలా చూడాలని ఇరిగేషన్ ఏఈ వెంకటేష్కు ఆదేశించారు. అలాగే క్యాం పెయింగు భక్తులు రాత్రిపూట బస చేయడానికి ఏర్పాటు చేసే హాట్ చూపరులకు అందంగా ఉండేలా తయారు చేయాలని ఐకెపి సిబ్బందికి ఆదేశించారు. క్యాంపెయింగ్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా తొమ్మిదవ తేదీ నుండి టూరిస్టులకు అందుబాటులో ఉండేలా క్యాంపెయింగ్ లో బస చేసి ఐటీడీఏ లోని మ్యూజియ మును సందర్శించి రాత్రి క్యాంపింగ్ లో బస చేస్తారని, పదో తేదీ నాడు కిన్నెరసాని బొజ్జగుప్ప గ్రామంలోని దర్శనీయ స్థలాలు చూసిన తర్వాత 11వ తేదీ నాడు బెండలపాడులోని వెదురు కర్రలతో తయారుచేసిన సామానులు అక్కడున్న పరిసరాలు చూసి టూరిస్టులు వారి స్వగ్రామాలకు వెళ్లిపోయేలా చూడాలని అన్నారు. క్యాంపెయింగులో బస చేసే టూరిస్టులకు ప్రత్యేకించి శు భ్రతకు సంబంధించిన కిట్ బ్యాగులు సరసమైన ధరలకు అందించాలని, కరకట్ట దగ్గర ఏర్పాటు చేసే స్టాల్స్ లో గిరిజన వంటకాలు, తృణధాన్యాలకు సంబంధించిన ఆహార పదార్థాలు, మరియు కల్చరల్ ప్రోగ్రామ్స్ తప్పని సరిగా నిర్వహించాలని, క్యాంపెయింగ్ మొదలుకొని కరకట్టలోని స్టాల్స్ వరకు విద్యుత్ దీపాలు అలంకరణ తప్పనిసరిగా ఏర్పాట్లు చేయాలని జనవరి 5వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు కావాలని అన్నారు. క్యాంపెయిన్ కి వచ్చే టూరిస్టులకు మరియు భక్తులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం రమాదేవి, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్లు, ఏఈ వెంకటేశ్వరరావు, ఏ సి ఎం ఓ రమణయ్య, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, ఐకెపి ఏపిఎం జగదీష్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి ఏతర సామాజిక వర్గాల ప్రజల భూ సమస్యలు పరిష్కరించండి.

**- తడికల శివకుమార్ బిఎస్పీ జిల్లా ఇన్చార్జ్ .**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,**భద్రాచలం నియోజక వర్గ పరిధిలో వివిద గ్రామాలలో వందల సంవత్సరాలుగా ఆదివాసుల తో సహజీవనం చేస్తున్న బహుజన వర్గాలకు చెందిన ఎస్సీ,బిసి,మత మైనారిటీ ల ప్రజలకు అనేక భూ సమస్యలు ఉన్నాయని కనీసం నివసించడానికి సెంట్ భూమి లేని పరిస్తితి నెలకొని ఉందని తక్షణమే రాజ్యాంగ వ్యతిరేఖమైన ఈ పరిస్థితిని పాలక ప్రభుత్వాలు పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాద్రి జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు. వెంకటాపురం మండలం ఎదిర గరామంలో జరిగిన పార్టీ కార్యక్రమం లో భాగంగా ఈ వ్యాక్యలు చేశారు. రాజ్యాంగంలో ఉన్న ఐదవ షెడ్యూల్ నిభందనలో వందశాతం రిజర్వేషన్ ఎక్కడా లేదని ఐదవ షెడ్యూల్ పెట్టే నాటికి ఆదివాసుల తో సహజీవనం చేస్తున్న బహుజన కులాలకు ఎస్టీ జాబితాలో చేర్చాలని బాబాసాహెబ్ అంభేద్కర్ చేసిన సూచన పాలకులు పెడచెవిన పెట్టడం వల్ల ఈ సమస్యలన్నీ ఉత్పన్నం అయ్యాయని వాటిని త్వరగా పరిష్కరించాలని అన్నారు. లేని ఎడల బహుజన్ సమాజ్ పార్టీ ఆ బాద్యత తీసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజక వర్గ అద్యక్షుడు కొండా చరణ్,నియోజక ఉపాధ్యక్షుడు కుమ్మరి రాంభాబు,సమాతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నాగేష్ ,పలువరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చుంచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కొత్తగూడెం డీఎస్పి అబ్దుల్ రెహమాన్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 27,**కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని చుంచుపల్లి సర్కిల్ ఆఫీస్ ను శుక్రవారం కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ తనిఖీ చేసారు. సర్కిల్ ఆఫీస్ ఆవరణలో మొదటగా మొక్కని నాటారు.సర్కిల్ ఆఫీస్ లో హాజరు లో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించ బడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందు పరచాలన్నారు. పెండింగ్ గ్రేవ్ కేసులపై సమీక్ష చేసారు.వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.సర్కిల్ ఆఫీస్ పరిధిలోని అన్నీ గ్రామాలకు గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు.
రికార్డుల నిర్వహణ,ఈ సాక్ష్య అప్లికేషన్ ఉపయోగించే విధానం, సీసీటీఎన్ఎస్, కోర్టు డ్యూటీ,పెండింగ్ సమన్లు,వారెంట్లు మొదలుగు వాటిని తనిఖీ చేశారు. సిబ్బంది అందరికీ నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పని సరని పని చేయాలని తెలిపారు.
సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు దర్యాప్తు జరుగుతున్న తీరు గంజాయి మరియు సైబర్ నేరాలు దర్యాప్తు తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను డిఎస్పి పరిశీలించారు. చుంచుపల్లి సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో డిఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని నేరాల కట్టడి కోసం అధికారులు సమిష్టిగా సమన్వయము తో మరింత శ్రమించడంతో పాటు నేరం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అధిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితులలోను వదలొద్దని సర్కిల్ ఆఫీస్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఏం జరుగుతుందని ఎప్పటికప్పుడు పరిశీలించడం తోపాటు ముందస్తు సమాచార సేకరణ అవసరమని క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఓపిక సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను పరిశీలించాలని డిఎస్పి తెలిపారు. త్వరలో గ్రామ పంచాయతీ ఎలక్షన్లు ఉన్నందువలన ప్రతి పోలీస్



స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సందర్శించి ఆ గ్రామాలలో ఉన్న రౌడీలు మరియు సస్పెక్ట్స్ లను, గుర్తించి ముందస్తు సమాచారం సేకరించి రాబోవు ఎలక్షన్లకు తయారీగా ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ ఆర్.వెంకటేశ్వర్లు మరియు సర్కిల్ ఎస్సైలు రమణారెడ్డి, రవికుమార్, రమాదేవి ట్రైనీ ఎస్సై అఖిల మరియు సర్కిల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి





**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)డిసెంబర్ 27:**భారత మాజీ ప్రధాని ఆర్థికవేత దివంగత మన్మోహన్ సింగ్ కి చుట్టుపల పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో అల చిత్రపటానికి పూలమాలేసి కొవ్వొత్తురు వెలిగించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి హైవేపై ఆయన చిత్రపటానికి పూలమాలేసి సంతాపం తెలిపి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా క్లిష్ట సమయంలో భారతదేశ ప్రజల కోసం గొప్ప ఆర్థిక సంస్కరణలు చేపట్టి భారతదేశాన్ని ప్రపంచంలో బలమైన దేశంగా తీర్చిదిద్దారని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలో దేశంలో రైతులకు వేల కోట్లు రుణమాఫీ పేద ప్రజల కోసం ఉపాధి హామీ పథకం విద్య హక్కు చట్టం సమాచార హక్కు చట్టం ప్రతి పౌరునికి ఆధార్ కార్డు తీసుకోవాలని దేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఆయన మరణం భారతదేశ నికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్ కామిశెట్టి శైలజ భాస్కర్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు పాశం సంజయ్ బాబు బొంగు జంగయ్య, గుడ్డేటి యాదయ్య ,కొలను శ్రీనివాస్ రెడ్డి, బక్క స్వప్న శ్రీనాథ్ ,ఊదరి నరసింహ, బద్రి లింగయ్య, నాయకులు భద్ర శ్రీహరి కేతరాజు అచ్చయ్య రాచకొండ భార్గవ్ ఊదరి శ్రీనివాస్, ఊదరి నరసింహ,బొబ్బిళ్ళ మురళి, పెద్దగోని రమేష్ గౌడ్ ,పాలమాకుల యాదయ్య, మాచర్ల సంతోష్, కంది భూపాల్ రెడ్డి ,చెరుకు లింగస్వామి, ఆవుల ఏసు, పాలమాకుల నరసింహ నందగిరి యాదయ్య మేకల దేవేందర్ రెడ్డి, బోయినపల్లి అరుణ్ అశ్విన్ రావుల స్వామి ఎస్కే జానిబాబు, మహమ్మద్ రఫీ కొంతం బుచ్చిరెడ్డి, ఐత రాజు లింగస్వామి, ఇప్ప వెంకటేష్ ,బండమీది వెంకటేష్, పాలడుగు బిక్షపతి, కంచరకుంట్ల రాంరెడ్డి గుండెబోయిన మహేష్ ,మర్రి మల్లికార్జున్ రెడ్డి, చింతల సాయిలు, వీరమల్ల సత్తయ్య బుడుగు రమేష్, శ్రీను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహణ...

**రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్**

**ఖమ్మం రూరల్, నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పరిశీలించిన హౌజింగ్ ఎండి**



**ఖమ్మం, డిసెంబర్-27:**ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతమ్ అన్నారు.

శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని మోతి నగర్, బొక్కలగడ్డ ప్రాంతాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను రాష్ట్ర హౌజింగ్ ఎండి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర హౌజింగ్ ఎండి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్ లతో సహకరించాలని తెలిపారు.

ప్రతి రోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్యుమరేటర్ లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్లు రూపొందించాలని ఎండి అధికారులకు తెలిపారు.

ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని ఎండి అన్నారు.

ఎండి తనిఖీల సందర్భంగా డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాం ప్రసాద్, ఎంపీడీఓ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలను కల్పించాలి: బిజెపి రాష్ట్ర నాయకుడు దారాసింగ్



**పెబ్బేరు డిసెంబర్26 (సి కే న్యూస్)**శ్రీశైలం ప్రాజెక్టులో భూమిని కోల్పోయిన నిర్వాసితులకు 98 జో ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పెబ్బేరులోని జూరాల కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నిర్వాసితుల కార్యాచరణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం చాలా గ్రామాల రైతులు భూములు త్యాగం చేసి,ఇండ్లను కోల్పోయి,ఊళ్లు కాళీ చేసి వెళ్లడం జరిగిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయాయాన్ని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో శ్రీశైలం ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సురేష్,రంగస్వామి,దాగోజీ,గోవిందు ,కృష్ణయ్య,శ్రీనివాసులు,గోపాల్ నాయుడు,ఖాదర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసినబీ- ఇంజ నరేష్ యూత్ కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు



**సి కే న్యూస్ యాదగిరిగుట్ట డిసెంబర్ 27** :వీషయం:-తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి అనసూర్య( సీతక్క) గారిని ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్ మర్యాదపూర్వకంగా కలిసీ ఆలేరు నియోజకవర్గానికి ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య గారికి మంత్రి పదవి రావాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారని సీతక్క గారికి వివరించారు అలాగే అత్యధిక నిధులు ఆలేరు నియోజకవర్గానికి కేటాయించాలని విన్నవించారు సీతక్క.మంత్రి పదవి నీధుల విషయంలో సానుకూలంగా స్పందించారు

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు శ్లాఘనీయం డా పులిపాటి ప్రసాద్..



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :-**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి తీరని లోటు అని. మన్మోహన్ సింగ్ మన దేశానికి అందించిన సేవలు శ్లాఘనీయమని డాక్టర్ పులిపాటి ప్రసాద్ అన్నారు. వివిధ హోదాల్లో దేశానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా పులిపాటి ప్రసాద్ గుర్తు చేశారు.దేశం ఓ విశిష్ట వ్యక్తిని కోల్పోయిందని అన్నారు.

మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26వ తేదీన పంజాబ్ లో జన్మించారు.. అనారోగ్యంతో బాధపడుతూ 2024 డిసెంబర్ 26వ తేదీన మృతి చెందారని అన్నారు.2004 - 2014 వరకు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా పనిచేశారని,

2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చారని తెలిపారు.

అధికారులు గుట్టుగా ఉంచే సమాచారాన్ని సామాన్యులు సైతం పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని 2005లో తీసుకు వచ్చింది కూడా మన్మోహన్ సింగే అని చెప్పారు. ప్రతి భారతీయ పౌరుడికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించాలనే లక్ష్యంతో మన్మోహన్ సింగ్ హయంలో ఆధార్ పథకం ప్రారంభించారని తెలిపారు. ఆయనకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ ఘన నివాళులు అర్పించారు..

## మన్మోహన్ సింగ్ గారి మృతి దేశానికి తీరని లోటు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య



**సికే న్యూస్ డిసెంబర్ 27 యాదగిరిగుట్ట**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆయన కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు సంతాపం తెలిపారు.

ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో స్వర్గీయ మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. మాట్లాడుతూ ‘‘డాక్టర్ మన్మోహన్ సింగ్. మరణం దిగ్భ్రాంతిని కలిగించింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో ముందుండి నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడు ఆయన. కేంద్ర ఆర్థిక మంత్రిగా దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని,.భారత మాజీ ప్రధాని, మేధావి, రాజనీతిజ్ఞుడు అయిన మన్మోహన్ సింగ్ వినయానికి, విజ్ఞానానికి, సమగ్రతకు ప్రతి రూపం. కోట్లాది మంది ప్రజల జీవితాలను దారిద్ర్యం నుంచి బయటకు తీసుకువచ్చారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు’ అన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**డిసెంబర్ 27 ( సీ కే న్యూస్) చేగుంట** :మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో కాంగ్రెస్ శుక్రవారం స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలోకాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, ముజామిల్,దుబ్బాక యూవజనా ఉపాధ్యక్షులు బోలా ప్రశాంత్, మండలం యూత్ ఉపాధ్యక్షులు బోయిని శ్రీకాంత్, దాన్ సింగ్ , తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.